I

# 3102 (N)

Total No. of Questions - 16
Total No. of Printed Pages - 8

Regd. No. 2 6 1 3 1 3 9 9 5 2

## Part - II
## TELUGU - Paper - I
## (NEW)
## (Elective Language)

M-3102-192412

Time : 3 Hours | Max. Marks : 100

గమనిక : ప్రశ్న పత్రము ప్రకారం సమాధానాలను వరుస క్రమంలో రాయాలి.

I. ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి. 1×6=6

1. క్షత్రియప్రవరుండ.............. కపిప్రభుండ!
2. నీతిప్రౌఢవిహారులైన ............... ధీరోత్తముల్.

M-3102-192412

II. క్రింది ప్రశ్నలలో ఒకదానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. 1×6=6

1. రుద్రపశుపతి ముగ్ధభక్తిని వివరించండి.
2. 'ఆంధ్రుడను' పాఠ్యభాగ సారాంశాన్ని తెలపండి.

M-3102-192412

III. క్రింది ప్రశ్నలలో ఒకదానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. 1×6=6

1. జోతిబాపులే సంఘసంస్కరణ ఉద్యమం గురించి రాయండి.
2. సి.పి. బ్రౌన్ తెలుగు సాహిత్యానికి చేసిన సేవను వివరించండి.



Visit CollegeDekho

**IV.** క్రింది ప్రశ్నలలో రెండింటికి 20 పంక్తులలో సమాధానాలు రాయండి. **2×4=8**

1. రాజేశ్వరి స్త్రీలకు ఏ విధమైన గౌరవస్థానం దక్కాలని కోరుకుంది?
2. 'ఉరి' కథలో సామాన్యుడి వేదన ఎటువంటిది?
3. 'వానకురిస్తే' కథ ఆధారంగా రైతు జీవితాన్ని వివరించండి.
4. రతన్ టాటా భారతీయులకు చేసిన సేవలను వివరించండి.

**V.** క్రింది వాటిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **2×3=6**

1. శుక్లవర్ణుఁడై ప్రజలఁ గాచుచు వెలుంగు.
2. ముక్కంటి! నాకింక దిక్కెవ్వరయ్యా?
3. కరుణకు నా గుండె పురిటి గీము.
4. పాదుకలలో పేగు కదిలింది.

**VI.** క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **2×3=6**

1. భీముడు తన గొప్పతనాన్ని ఎలా చెప్పుకున్నాడు?
2. శివుడు రుద్రపశుపతికి ఇచ్చిన వరమేమిటి?
3. భాస్కర శతక కర్త బోధనలను తెలపండి.
4. బాటసారి వ్యథను వివరించండి.



Visit CollegeDekho

**VII.** క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **2×3=6**

1. సత్యశోధక సమాజం లక్ష్యాల గురించి రాయండి.

2. జాయసేనాపతి కళింగ యుద్ధం గురించి రాయండి.

3. ఘటంచిందు గురించి వివరించండి.

4. దొర స్వభావాన్ని వివరించండి.

**VIII.** క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **2×3=6**

1. నన్నయ గురించి రాయండి.

2. పాల్కురికి సోమన గురించి సంగ్రహంగా తెలపండి.

3. శ్రీరంగం శ్రీనివాసరావు గురించి రాయండి.

4. తాపీ ధర్మారావు గారి గురించి రాయండి.

**IX.** క్రింది వాటిలో ఒకదానికి లేఖ రాయండి. **1×5=5**

1. చదువు గురించి వివరిస్తూ తల్లిదండ్రులకు లేఖ.

2. విహారయాత్ర గురించి మిత్రునికి లేఖ.

**X.** క్రింది పదాలలో నాల్గింటిని విడదీసి సంధిపేరు, సూత్రం రాయండి. **4×3=12**

1. అత్యంత

2. సీతాన్వేషణ

M-3102-92412



Visit CollegeDekho

3. నిలువెల్ల

4. పల్లెటూరు

5. దేవర్షి

6. కన్నీరొలికిన

7. ఏమిసేయుదును

8. నేలcబడి

**XI.** క్రింది పదాలలో నాల్గింటికి విగ్రహవాక్యాలు రాసి, సమాసాల పేర్లు రాయండి. **4×2=8**

1. యక్షరాక్షసులు

2. కమలాక్షుడు

3. ముల్లోకములు

4. శిరోవేదన

5. శీతవాయువు

6. నిండునదులు

7. నడిసముద్రం

8. తల్లిమాటలు

M-3102-192412 M-3102-192412 M-3102-192412



Visit CollegeDekho

**XII.** క్రింది పదాలలో ఐదింటికి పదదోషాలను గుర్తించి సరైన రూపాలను రాయండి. 5×1=5

1. యింద్రుడు
2. ఎంకడు
3. అంస
4. సీతాకాలం
5. ఆక్రుతి
6. శతృవు
7. విధ్యార్థి
8. వుంగరము
9. కధ
10. రుణం

**XIII.** క్రింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోకి అనువదించండి. 5×1=5

1. Action speaks louder than words.
2. R.K. Narayan is a famous novelist.
3. The farmer works hard in the field.
4. The Ganga is the longest river in India.
5. Time is very precious.

M-3102-192412
M-3102-192412 M-3102-192412



Visit CollegeDekho

5×1=5

XIV. క్రింది గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

శ్రీకాకుళం జిల్లా మందస సంస్థాన గ్రామమైన గుడారి రాజమణిపురంలో 1914లో పుట్టిన గున్నమ్మకి చిన్నప్పుడే కన్నవారు దూరమయ్యారు. పది సంవత్సరాల వయస్సులో మాధవయ్యతో వివాహమయ్యింది. గున్నమ్మ మూడు నెలల గర్భవతిగా ఉన్నప్పుడు ఆమె భర్త మరణించాడు. బ్రిటిష్ వారి అండతో మందస జమీందారు రైతులను పీడించి అధిక పన్నులు వసూలు చేసేవాడు. ఈ దోపిడీని ఎదిరించాలని సాసుమాను గున్నమ్మ రైతులలో చైతన్యం తీసుకువచ్చారు. జమీందారు జగన్నాథరాజుకి వ్యతిరేకంగా సాసుమాను గున్నమ్మ నాయకత్వంలో అడవిని కొట్టించి కట్టెలను ఎడ్ల బండ్లపై రైతులు ఇళ్లకు తరలించారు. ఈ చర్య అటు జమీందారును, ఇటు బ్రిటిష్ వారిని కలవరపరిచింది. 1940 ఏప్రిల్ ఒకటవ తేదీన రాజమణిపురంపై పోలీసులు, సంస్థానం భటులు దాడి చేశారు. ఈ పోరాటంలో ఇరవై మంది రైతులు, నలుగురు పోలీసులతో పాటు, గర్భవతిగా ఉన్న గున్నమ్మ కూడా వీరమరణం పొందింది. అప్పటికి ఆమె వయసు ఇరవై ఆరు సంవత్సరాలు మాత్రమే. స్వాతంత్ర్యం వచ్చాక గున్నమ్మ త్యాగాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం గుడారి రాజమణిపురం గ్రామం పేరును వీరగున్నమ్మపురంగా మార్చింది.



Visit CollegeDekho

1. గుడారి రాజమణిపురం గ్రామం పేరును రాష్ట్ర ప్రభుత్వం ఏమని మార్చింది?

2. మందస పోరాటం ఎప్పుడు జరిగింది?

3. మందస పోరాటం నడిపిన వీరనారి ఎవరు?

4. మందస పోరాటం నాటి జమీందారు ఎవరు?

5. మందసలో జమీందారును, బ్రిటిష్ వారిని కలవరపరిచిన విషయం ఏమిటి?

M-3102-192412

**XV.** క్రింది వాటిలో ఐదింటికి ఏకవాక్య/పద సమాధానాలు రాయండి. **5×1=5**

**1.** భీముడు పుష్పాల కోసం ఎక్కడికి వెళ్ళాడు?

**2.** శివుడు దేనిని తన కంఠంలో ఉంచాడు?

**3.** రుద్రపశుపతికి ప్రత్యక్షమైనది ఎవరు?

**4.** మనిషికి విషం ఎక్కడుంటుంది?

**5.** బాటసారి కోసం పల్లెటూరిలో పలవరించింది ఎవరు?

**6.** గాండీవి అని ఎవరిని అంటారు?

**7.** కోడి దేనిని తెలియజేస్తూ కూత కూసింది?

**8.** సుమతీ శతకాన్ని రచించింది ఎవరు?

M-3102-192412 M-3102-192412



Visit CollegeDekho

**XVI.** క్రింది వాటిలో ఐదింటికి ఏకవాక్య/పద సమాధానాలు రాయండి. 5×1=5

1. జోతిబాపులే తల్లిదండ్రుల పేర్లు ఏమిటి?

2. జోతిబాపులే దంపతులు పెంచుకున్న బాలుని పేరేమిటి?

3. జాయన అక్కల పేర్లు ఏమిటి?

4. నందికేశ్వరుడు పేరుతో ఉన్న గ్రంథం ఏమిటి?

5. సి.పి. బ్రౌన్ పాఠ్యభాగ రచయిత ఎవరు?

6. హరిహరీ పదాలకు మారుపేరేమిటి?

7. "జానపదులు" అంటే ఎవరు?

8. తాపీ ధర్మారావుగారి ఆత్మకథ పేరు ఏమిటి?

---

M-3102-192412

M-3102-192412

M-3102-192412



Visit CollegeDekho